# సువర్ణ భారతం


- ఇమంది రామారావు

''రెండు చిరుతపులుల నడుమ హాయిగా గుండెమీద చేయి వేసుకుని నిద్ర పోగలను. ఇద్దరు మనుష్యుల మధ్య ఒక్కక్షణం కూడా అప్రమత్తంగా వుండలేను'' అంటాడు చెంఘిజ్‌ఖాన్. ఆ మాటలు సువర్ణకి ఎంతో ఇష్టం. మనుష్యుల్ని గురించి ఎంత గొప్ప విశ్లేషణ ఇది! మనుషుల మనస్తత్వం ఎంత భయంకరంగా వుంటుంది?

సువర్ణ భారతికి పాతికేళ్లొచ్చాయి. అయినా పెళ్లి చేసుకోలేదు. సువర్ణ పెళ్లి చేసుకోలేదు అనేకంటే సువర్ణని చేసుకోవడానికి ఎవరూ రాలేదు అనడం న్యాయం. గ్రాడ్యుయేషన్ పూర్తయిన తర్వాత ఒకటి రెండు ప్రైవేటు కంపెనీల్లో పని చేసింది. ఆ కంపెనీల ప్రొప్రైటర్స్ పచ్చిగా పడుకుంటావా అని అడిగేసరికి పళ్లు రాలగొట్టి చేతిలో పెట్టి ఇంటికొచ్చేసింది. ప్రస్తుతం ట్యూషన్లు చెప్పుకుంటూ బ్రతుకుతోంది.

ఇంట్లో తనమీద ఆధారపడే ప్రాణాలు రెండే. ఒకటి తండ్రి, రెండోది తమ్ముడు. తండ్రి స్వరాజ్యం. భయంకరమైన దేశభక్తికి ప్రతిఫలంగా ఓ కాలు విరిగిపోయింది. ఇతగాడికి స్వాతంత్ర్య సమరయోధులకు చెందవలసిన ఏ రాయితీలు చెందలేదు సరికదా ఏ దారిదోపిడీ కేసులోనో కాలు పోగొట్టుకుని స్వతంత్ర సమరయోధుడంటావా? ఆధారాలు చూపించు అని ఏలినవారు దబాయించేసరికి స్వరాజ్యం కోసం స్వరాజ్యంగా తన పేరునే మార్చుకుని అతగాడు తాను గాంధీజీ పిలుపుకు ప్రభావితుడునై స్వరాజ్యంకోసం సమరం చేసానుగానీ మీరిచ్చే శ్వేతపత్రాలూ, టెలిఫోన్ కనెక్షన్లూ, ట్రైన్ కన్‌సెషన్స్ కోసమూ కాదని ఆ రోజుల్లోనే ఎదురు తిరిగి అందరికీ దూరమైపోయాడు. ఇక తమ్ముడు భరత్ చాలా దురదృష్టవంతుడు. పుట్టగానే తల్లిని పోగొట్టుకున్నాడు. స్వాతంత్ర్యం వచ్చి యాభై సంవత్సరాలు నిండిపోయాయి. యాభై ఒకటిలోకి అడుగుపెట్టాం.

మర్నాడే స్వతంత్ర దినోత్సవం. ఊళ్లో జండాలు కట్టడం మొదలుపెట్టేశారు. సువర్ణ తన ఇంటి ముందు జండా ఎగరేయడానికి తగిన ఏర్పాట్లు చేసింది. ట్యూషన్‌కొచ్చే స్టూడెంట్స్‌కి మిఠాయి పంచడం, ఆరోజు పండుగ చేసుకోవడం సువర్ణకి ఇష్టం. సువర్ణకి ఇష్టం అని చెప్పడంకంటే సువర్ణ తండ్రి స్వరాజ్యంకి ఇష్టం అంటే ఇంకా బావుంటుంది. అందుకే రేపటి జండా వందనంకోసం ముందురోజే ఘనంగా ఏర్పాట్లు చేయడంలో తన స్టూడెంట్స్‌తోపాటు నిమగ్నమైపోయింది సువర్ణ.




సువర్ణ దగ్గర చదువుకుంటున్న వాళ్లందరూ వయసులో వున్న పిల్లలే. చురుకైనవాళ్లు. తెలివైనవాళ్లు. అందుకే సమకాలీన సమస్యమీద మాట్లాడుతూ జోక్స్ కట్ చేస్తున్నారు.

''ఒరేయ్ అర్ధరాత్రి ఒంటరిగా ఆడది ఇంటికి సురక్షితంగా చేరగలిగిన రోజు నిజమైన స్వాతంత్ర్యం సిద్ధించినట్లు అని గాంధీజీ అన్నారు. దీని భావమేమి శ్రీనివాసా?'' అని రఘు శ్రీనుని అడిగాడు.

''అర్ధరాత్రి ఒంటరిగా ఎందుకు బయటకెళ్లాలి?'' అడిగాడు శ్రీను.

''ఏదో ఆపదలో వుండి తన తల్లికో, తండ్రికో ప్రమాదం సంభవించి వుండవచ్చు. ప్రక్క వీధిలో డాక్టరుండవచ్చు. పిలవడానికి వెళ్లకూడదా?'' రఘు సమాధానం.

''ఒంటరిగా ధైర్యంగా వెళ్లగలిగింది. తిరిగి ఎందుకు రాలేదు?'' శ్రీను అడిగాడు.

''రానివ్వాలి కదా రౌడీమూకలు?''

''ఒరేయ్ రఘూ! అప్పుడే ఆ రోజుల్లోనే రౌడీమూకలు వున్నారు కాబట్టి గాంధీజీ ఆ మాట అన్నారు. కానీ ఇప్పుడు రౌడీలే రాజ్యం చేస్తున్నారు. మరి రక్షణ వుంటుందనుకోవడం హాస్యాస్పదం కాదా?'' అన్నాడు శ్రీనివాస్.

ఆ మాటకు అందరూ నవ్వారు. సువర్ణ వారికేసి సీరియస్‌గా చూసింది.

''మాడమ్! మీరు సీరియస్ అవకండి. నిజం ఆలోచించండి. ఈ రోజుల్లో పోలీసులు రేప్‌లు చేస్తున్నారు. డాక్టర్లు మర్డర్లు చేస్తున్నారు. న్యాయవాదులు న్యాయం కళ్లుకప్పి అబద్ధపు సాక్ష్యాలు చెప్తున్నారు. ఇలా కంచే చేను మేసే సంస్కృతి ప్రబలిపోయింది. వియ్ కాంట్ హెల్ప్ దిస్ కంట్రీ'' అన్నాడు రఘు.

''ఎందుకు బాగుపడదూ? అది మన చేతిలోనే వుంది'' అన్నాడు స్వరాజ్యం.

''ఎలా? మనం ఏం చేయగలం?''

''ఓట్లు వేసి గెలిపించింది మనమేగా''

''అవును. ఇంటికో ఉద్యోగం ఇస్తామంటే ఆశపడ్డాం. చుక్కల్ని తాకే ధరలు నేలమీదకు దించుతామంటే నిజమేనేమో అనుకున్నాం. మా ప్రభుత్వం వస్తే కూడూ గుడ్డా నీడ పదిలం అన్నారు. మళ్లీ రామరాజ్యం వస్తుందేమోనని భ్రమపడ్డాం. ఇది తప్పా?''

''తప్పొప్పులు ఆలోచించవలసిన సమయం కాదిది. స్వతంత్రం వెన్నుమీద రాచపుండు పుట్టింది. దీన్ని సమూలంగా నిర్మూలించాలి లేదా మనకు సిద్ధించిన స్వతంత్రాన్ని చంపుకోవాలి'' స్వరాజ్యం ఆవేశంగా అన్నాడు.

''అంటే?''

''తప్పు జరిగితే అక్కడే బదులివ్వాలి. మంచి చేస్తే మనకు చేతనైన సహకారం తక్షణమే అందివ్వాలి''

''మరి శాంతి భద్రతలూ, చట్టం?'' రఘు అడిగాడు.



''నేతిబీరకాయలే'' నవ్వుకున్నాడు స్వరాజ్యం.

''అమ్మా సువర్ణా! బాగా పొద్దుపోయింది. రేపుదయమే రమ్మని చెప్పు. ఇక ఇళ్లకు పంపించు వీళ్లని'' అన్నాడు స్వరాజ్యం.

నిజమే! సమయం పదకొండున్నరయ్యింది. అందరూ ఇరుగుపొరుగు వాళ్లేగానీ రఘు మాత్రం దూరంగా వుంటాడు ఊరి చివర.

సువర్ణ స్కూటీ డ్రైవ్ చేస్తుంది. తనకు భయమన్నది ఎలా వుంటుందో తెలీదు.

''రఘూ! నిన్ను నేను డ్రాప్ చేస్తాను'' అంది సువర్ణ.

''ఈ రాత్రప్పుడు మీరెందుకు మాడమ్. నేనే ఎలాగో వెళ్లిపోతాను'' అన్నాడు రఘు.

''ఎలా వెళతావు?''

''నడిచి''

''అందుకే డ్రాప్ చేస్తానంటున్నాను''

''మీరొక్కరే తిరిగి ఒంటరిగా!''

''రాగలను. నాకేం భయం లేదు''

స్కూటీ స్టార్ట్ చేసింది.

వెనక సీట్లో రఘు కూర్చున్నాడు.

స్కూటీ ఫాస్ట్‌గా డ్రైవ్ చేస్తోంది.

రఘు, సువర్ణ నడుం భయంతో గట్టిగా పట్టుకున్నాడు.

రోడ్డు నిర్మానుష్యంగా వుంది. అక్కడక్కడ ఒకరిద్దరు తప్ప ఎవరూలేరు. రఘుని ఇంటి దగ్గర డ్రాప్ చేసింది. తిరిగి అదే వేగంతో వస్తుండగా స్కూటీకి అడ్డంగా ఒక ఆకారం నుంచుంది.

స్కూటీకి సడెన్‌గా బ్రేకు పడింది.

ఆ ఊరిలో పాలక వర్గానికి చెందిన యూత్ ప్రెసిడెంట్. పేరు సుందరం.

''ఏం కావాలి?'' సీరియస్‌గా అడిగింది సువర్ణ.

''నువ్వు''

''నేనెవర్నో నీకు తెలీదా?''

''స్వరాజ్యానికి కూతురువని, సువర్ణభారతివని తెలుసు''

''తెలిసే నా దారికి అడ్డం పడ్డావా?''

''అయిదు నిముషాల క్రితం ఒక యువకుడు నిన్ను గట్టిగా అదుముకుని ప్రయాణం చేయలేదా?''

కోపాన్ని కంట్రోల్ చేసుకుంటూ ''అతడు నా స్టూడెంట్''

''నేనూ నీ స్టూడెంటే అనుకో. ఎక్కించుకుంటావా స్కూటీమీద'' అన్నాడు వ్యంగ్యంగా.

అంతే!

చెప్పు తీసింది. ఆ చెంపా ఈ చెంపా వాయించి-

''మైండిట్. పేగులు చీరేస్తాను ఏమనుకుంటున్నావో'' అంటూ స్కూటీ స్టార్ట్ చేసి వాయువేగంతో వెళ్లిపోయింది సువర్ణ.

''ఏమయిందమ్మా?'' కంగారుగా అడిగాడు స్వరాజ్యం.

''ఏం లేదు నాన్నా. దార్లో రోడ్డుమీద బండరాళ్లు ఎవరో పెట్టారు''

''ఇంకెవరు దొంగలే. ఏం జరిగింది?'' అప్రయత్నంగా అతని గొంతులో భయం తొంగి చూసింది.

''ఏం జరుగుతుంది నాన్నా. ఏమైనా జరిగితే ఇంటికి వచ్చేదాన్నా. ఏం జరగలేదు నాన్నా. నాకేం జరగదు. మీరు నిశ్చింతగా వుండండి'' అంది. గట్టిగా ఊపిరి పీల్చుకున్నాడు స్వరాజ్యం.

భళ్లున తెల్లారింది.

'వందేమాతరమ్' పాట వినిపిస్తోంది.

స్పీకరు సెట్లు పెట్టారేమో దేశభక్తి గీతాలు గొంతులు పెద్దవి చేసుకుని మరీ వినిపిస్తున్నాయి. స్వరాజ్యం తలంటుకుని స్నానం చేశాడు. రాట్నం బయటకి తీసి నూలు వొడుకుతూ-

''కొల్లాయి గట్టితేనేమీ
మా గాంధీ కోమటై పుట్టితేనేమి'' వొణుకుతున్న స్వరంతో పాడుతూ మురిసిపోయాడు. ఖద్దరు ధరించాడు. తను డైరీలో వ్రాసుకున్న గాంధీజీతో అనుభవాలు మళ్లీ మళ్లీ చదువుకున్నాడు. ఇంటి ముందరే కూతురు సువర్ణ, కొడుకు భరత్ మిగతా స్టూడెంట్స్ అందరితో జండావందనం చేశారు. నిలువెల్లా పులకించిపోయాడు.


''అమ్మా సువర్ణా! నాకీ రోజు చాలా ఆనందంగా వుందమ్మా. భారత మాత దాస్య శృంఖలాలు ఛేదించి స్వతంత్రం పొందినందుకు. ఆ స్వాతంత్ర్య స్వేచ్ఛావాయువులు తొంభై కోట్లమంది పీల్చుకుంటున్నందుకు ఎంత ఆనందంగా వుందో'' అంటూ తన్మయత్వంతో వుండిపోయాడు.

''స్వాతంత్ర్య భారత్‌కీ జై!
గాంధీ మహాత్మాకీ జై!
జవహర్‌లాల్ నెహ్రూకీ జై!
వీరనారి ఇందిరాకీ జై!''

ఇలా జయజయధ్వానాలు వినిపిస్తున్నాయి.

స్టూడెంట్స్ అందరూ వచ్చారు. రఘు ఎందుకు

# మహాత్మాగాంధీకీ జై!



అక్కడ, ఆ విగ్రహం ఎప్పుడు ప్రతిష్ఠించారోనని
ఆశ్చర్యం కలుగుతుంది!
కదలదు, మెదలదు, కనురెప్పలు కొట్టదు,
శ్వాస పీల్చదు–
నెత్తిన పిలక, కళ్లజోడు, చేతిలో కర్ర, బొడ్లో గడియారం
కాళ్లకు చెప్పులు మాత్రం వుండవు!
సిల్వర్ కలర్ కోటింగులో... అచ్చం
మహాత్మాగాంధీజీయే!!
స్వాతంత్ర్య ఫలాలను ఏకరువుపెట్టి
దేశభక్తి గురించి బల్లలు గుద్ది
సత్యాహింసల మహిమలు చెప్పి
అలసి, వేదిక దిగి, హాలు బయటకు వచ్చేవేళ
దేశభక్తులు, రాజకీయ నాయకులు, మేధావులు
ద్వారపాలకుడిలా నిలిచిన
గాంధీజీని చూసి ఆశ్చర్యపోతారు!
వింతగా చూస్తారు!!
చుట్టూ ప్రదక్షిణలు చేసి ముచ్చట పడతారు..
ఔరా! అని ముక్కున వేలేసుకుంటారు!
మాట్లాడ్డానికి యత్నిస్తారు–
ఆ విగ్రహం మాట్లాడదు, చూపు మరల్చదు, భంగిమ
మార్చదు!
ఎవరికోగాని, ఆ విగ్రహం ఎండిన డొక్కలు
కనిపించవు..
వారు ఆవేశంగా జేబులో చేయిపెట్టేందుకు
ప్రయాసపడతారు
కానీ–
ఎంత వెదికినా, వారి చొక్కాలకు జేబులే వుండవు!!

–యం. కె. సుగమ్‌బాబు

రాలేదో అర్థంకాలేదు. పదకొండు దాటింది.

రఘు ఇంటికి బయలుదేరింది సువర్ణ.

రోడ్లనిండా కోలాహలం. దేశభక్తి పొంగి పొర్లుతూ వుంది. ఎక్కడ చూసినా ఆనందం, కేరింతలు. గాంధీ వైన్స్, జవహర్ వైన్స్, ఇందిరా హాట్‌డ్రింక్. దేశభక్తి త్యాగధనుల స్మృతిచిహ్నాంగా వెలసిన బార్లు బారులుతీరి బిజీబిజీగా ఉన్నాయి.

రఘు ఉదయమే బయలుదేరి వెళ్లిపోయినట్లు రఘు ఇంట్లో చెప్పారు.

''ఎవరితో బయలుదేరాడు?''

''ఎవరో సుందరం మనుషులు వచ్చారు. తీసుకెళ్లారు. అటునుంచి అటే మీ ఇంటికి వస్తానని చెప్పాడు'' అంది రఘు తల్లి.

సువర్ణకి ఏదో అనుమానం బలపడుతోంది.

సుందరం మనుష్యులు ఎందుకు తీసుకెళ్లారు?

కక్ష తీసుకోవాల్సింది తనమీద కదా! ఇది రాజకీయం. పావుల్ని కదపడం వారి వారి మేధాసంపత్తిమీద ఆధారపడి వుంటుంది. సుందరం అటునుంచి నరుక్కు వచ్చాడన్న మాట.

స్కూటీ సుందరం గెస్ట్‌హౌస్‌కేసి బయలుదేరింది.

పార్టీ మనుషులు హడావుడి. వచ్చిపోయే దేశభక్తులు. పవిత్రతను బలవంతంగా పులుముకుందా వాతావరణం. సుందరం సువర్ణకి ఎదురొచ్చాడు.

''స్వాగతం! సుస్వాగతం. నువ్వొస్తావని నాకు తెలిసే రఘుని మా కస్టడీలో ఉంచాం. రాత్రి నువ్వు నీ చెప్పుతో ఆ చెంపా ఈ చెంపా వాయించినప్పటి నుంచి నీమీద మోజు నిముష నిముషానికి పెరిగిపోతోంది. నీకు పొగరెక్కువ. ఆ పొగరే నాకు ఇష్టం. నన్నడిగితే పొగరులేని ఆడదానితో శృంగారం చప్పిడికూడు తిన్నట్టుంటుంది. వగరూ పొగరూ కులుకూ తళుకూ అన్నీ నీలో వున్నాయి, అందుకే నిన్ను ఇక్కడకు రప్పించుకున్నాను''

''రఘుని నాతో పంపిస్తావా లేదా?'' సూటిగా అడిగింది.

''నువ్వు నాతో పడుకుంటావా? లేదా?'' అంతే సూటిగా ప్రశ్నించాడు సుందరం.

''పళ్లు రాల్తాయ్''

''అది పాత కథ. ఈ రోజు కథ, నా ఈ స్పాట్ కథ చెప్పు నీ సమాధానం ఇన్‌స్టెంట్ ఫ్లేవర్‌నివ్వాలి'' అన్నాడు కసిగా. స్కూటీ వెనక్కి తిప్పబోయింది.

''అంత శ్రమ పడవద్దు బేబీ. నువ్వు తిరిగి వెళ్లడం, పోలీసులకు కంప్లైంట్ ఇవ్వడం, వాళ్లు రావడం అంతా న్యూసెన్స్. నువ్వు మర్యాదగా లొంగిపోతే నా కోరిక మాత్రమే తీర్చుకుంటాను. లొంగకపోతే నాతోపాటు మరో ఏడుగురున్నారు.''

''అష్టదరిద్రులా! ఛీ''

''అష్ట దిక్పాలకులం కావచ్చుగా. మాకిష్టం లేకుండా ఏ పని జరగదు. జరగనివ్వం. కమాన్ రా'' చెయ్యి చాచాడు సుందరం. చెయ్యి విదిలించి కొట్టింది.

''అదే... అదే ఆ పొగరంటేనే నాకు ప్రాణం'' అంటూ గట్టిగా కౌగలించుకోబోయాడు.

సువర్ణ చేతుల్ని విడదీసి కసిగా కొరికేసింది పిచ్చి పట్టినట్లు.

''అమ్మోయ్! నువ్వు జాణవే. ఇలా తిరగబడ్డావూ అంటే ఒప్పుకోవడం ఇష్టం లేనట్టేకదా. కమాన్ బ్రదర్స్. షేర్ షేరో'' అంటూ అరిచాడు. అపర దుశ్శాసనుల్లాంటి వారు వచ్చి చుట్టూ వలయంలా ఏర్పడ్డారు.

సువర్ణ ఒంటరిది.


అబల, ఆడది, అసహాయి.

ఎదురుగా వినోదం చూస్తున్నట్లు గుడ్లప్పగించి చూస్తున్న జనం, దేశభక్తులు. పవిత్ర భారతమాతను తెల్లారినప్పటి నుంచీ తలచుకుంటున్న దేశభక్తులు.

''ఇప్పుడేం చేస్తావు సువర్ణా!''

అంటూ చీర పైట చెంగు అందుకున్నాడు. చీర లాగేశాడు. లంగా, జాకెట్ మాత్రమే వుంది. రెండు చేతుల్ని అడ్డంగా పెట్టుకుంటూ సిగ్గుతో బిక్క చచ్చిపోయింది.

''అమ్మా! అయ్యా! ఇంతమంది వేడుకలా చూస్తున్నారు. వీరి దౌర్జన్యం అరికట్టలేరా?'' అప్రయత్నంగా దుఃఖం ముంచుకొచ్చింది సువర్ణకి. ఎవరూ ఉలుకూ పలుకూ లేకుండా వుండిపోయారు.



## అడ్డొచ్చిన ఇమేజ్

చిరంజీవి కొత్త చిత్రం 'స్నేహంకోసం' మాతృకైన 'నట్పుకాగ' తమిళ చిత్రం ఘనవిజయం సాధించింది. ఆ చిత్రంలో హీరో శరత్‌కుమార్ పాత్రతోపాటు మరో ముఖ్యమైన పాత్రకటుంది. దానిని విజయకుమార్ పోషించాడు. తెలుగులో తీద్దామనుకునేసరికి విజయకుమార్ పాత్రను హీరో కృష్ణతో చేయిద్దామనుకున్నారట. కాని ఈ చిత్రంలో ఒక సన్నివేశంలో హీరో, విజయకుమార్ కాళ్లు పట్టుకోవల్సి వస్తుంది. తెలుగులో చిరంజీవి, కృష్ణ కాళ్లను పట్టుకునే సన్నివేశాన్ని ఆయన అభిమానులు హర్షించరనే వుద్దేశ్యంతోనే తెలుగులో కూడా విజయకుమార్‌నే ఆ పాత్రకు ఎంపికచేశారని వినికిడి. అభిమానులా? మజాకా?

– విహారి

## స్నేహ లత

★ రవికిరణ్
చదువు: బిఎ, వయసు: 28సం.లు, హాబీలు: రేడియో, అడ్రసు: రవికిరణ్, కేరాఫ్ ఇన్‌స్పెక్టర్ సి.వి.రావ్, 116 బిఎన్, సిఆర్‌పిఎఫ్, ఆలీఘడ్-202001.

★ శివన్నారాయణ
చదువు: బియస్సీ, వయసు: 21సం.లు, హాబీలు: పత్రికలు చదవడం, అడ్రసు: శివన్నారాయణ, ఎసి(ఐఐటి)రావ్, ఎవిఎస్ఎన్, టిఆర్‌నెం.9815141, సిఐటిఎఫ్, జెవిఎల్(డబ్ల్యు), బెంగుళూరు-560015.

★ వై.ఎస్.చౌదరి
చదువు: బి.ఇ(తృతీయ), వయసు: 21సం.లు, హాబీలు: పుస్తకాలు చదవడం, అడ్రసు: వై.ఎస్.చౌదరి, ఇంటినెం.38, కృష్ణరాపన్ కాలనీ, అమరావతి-444605.

★ పి.నాగేశ్వరరెడ్డి
చదువు: బిఎ(ఫైనల్), వయసు: 28సం.లు, హాబీలు: పత్రికలు చదవడం, అడ్రసు: పి.నాగేశ్వరరెడ్డి, పాన్ షాప్, హెడ్‌పోస్టాఫీసు ఎదుట, భద్రాచలం.

★ బి.శాంతరాజ్
చదువు: బియస్సీ, వయసు:19సం.లు, హాబీలు:పత్రికా పఠనం, అడ్రసు: బి.శాంతరాజ్ 3/354-1, కదిరి-515591.

★ యస్.కిరణ్‌కుమార్
చదువు: ఇంటర్, వయసు: 17సం.లు, హాబీలు: కవితలు వ్రాయడం, అడ్రసు: యస్.కిరణ్‌కుమార్, సన్నాఫ్ యస్.కోటేశ్వర్రావు, సిద్ధాపురం రైల్వేగేటు వద్ద, ఆకివీడు-534235.

★ సూదా శివరామకృష్ణ
చదువు: ఎం.కాం, వయసు:24సం.లు, హాబీలు: రచనలు చేయడం, అడ్రసు: సూదా శివరామకృష్ణ, కామర్స్ లెక్చరర్, గౌతమ్ జూనియర్ కాలేజీ, సజ్జాపురం, తణుకు-534211.

★ చలపాక మాధవ కనక సింహాచలం
చదువు: 7వ తరగతి, వయసు: 22సం.లు, హాబీలు: పత్రికా పఠనం, అడ్రసు: చలపాక సింహాచలం, ఇంటి నెం.8-51, ఎస్‌బిఐ దగ్గర, మెయిన్‌బజార్, దుగ్గిరాల, గుంటూరు జిల్లా.

★ మామిడి మహేంద్ర
చదువు: ఎం.ఎ, వయసు: 25సం.లు, హాబీలు: పత్రికా పఠనం, అడ్రసు: మామిడి మహేంద్ర, డోర్‌నెం.11-54-29, గులాబ్‌చంద్ వీధి, విజయవాడ-520001.

★ లంక వెంకట్రావు
చదువు:-, వయసు: 35సం.లు, హాబీలు: సినిమాలు, అడ్రసు: లంక వెంకట్రావు, పి.బి.నెం.17, ఇసిఐఎల్, హైదరాబాద్-500062.

★ పి.రాజేష్
చదువు: 10వ తరగతి, వయసు: 15సం.లు, హాబీలు: పత్రికా పఠనం, అడ్రసు: పి.రాజేష్, సన్నాఫ్ పి.బి.ఎస్.స్వామి, కెడిసిసి బ్యాంక్, కంచికచర్ల-521180, కృష్ణా జిల్లా.

★ బి.సంతోష్‌కుమార్
చదువు: 10వ తరగతి, వయసు: 16సం.లు, హాబీలు: పత్రికలు చదవడం, అడ్రసు: బి.సంతోష్‌కుమార్, సన్నాఫ్ బి.శ్రీనివాస్, ఇంటినెం.12-67, భీంగల్, నిజామాబాద్ జిల్లా.

★ ఎ.శ్రీనివాస్‌రాజు
చదువు: ఎంఎబిఇడి, వయసు: 31సం.లు, హాబీలు: పత్రికాపఠనం, అడ్రసు: ఎ.శ్రీనివాసరాజు, 2-10-6, ముకరంపుర, కరీంనగర్-505002.

★ కె.జగన్
చదువు: 10వ తరగతి, వయసు: 19సం.లు, హాబీలు: పుస్తక పఠనం, అడ్రసు: కె.జగన్, బి.ఎన్.ఆర్ కాలనీ, దేవర్‌కంద, నల్గొండ జిల్లా.

★ జి.వినోద్‌కుమార్ యాదవ్
చదువు: బి.కాం(తృతీయ), వయసు: 21సం.లు, హాబీలు: సంగీతం వినడం, అడ్రసు: జి.వినోద్‌కుమార్ యాదవ్, ఇంటినెం: 1-2-217/3/డి, న్యూ-804, స్ట్రీట్‌నెం: 9, దోమల్‌గూడ, హైదరాబాద్-500029.

★ యస్.డి.రెడ్డి
చదువు: ఇంటర్, వయసు: 24సం.లు, హాబీలు: పుస్తక పఠనం, అడ్రసు: యస్.డి.రెడ్డి, క్వార్టర్ నెం: 230/ ఒపిపి-178, రైల్వే కాలనీ, బసంత్ రోడ్, పహార్ గంజ్, న్యూఢిల్లీ-55.

★ పి.మోహన్
చదువు: బియస్సీ, వయసు:24సం.లు, హాబీలు: సంగీతం, అడ్రసు:పి.మోహన్, సన్నాఫ్ పి.చిన్నయ్య, పాన్ నెం:322, ఎఇఎల్.ఎస్ఇసి, ఎఫ్‌టిసి, జలహల్లి(డబ్ల్యు), బెంగుళూరు-15.

★ పి.ప్రేమ
చదువు: ఇంటర్, వయసు: 19సం.లు, హాబీలు:-, అడ్రసు: పి.ప్రేమ, పోస్ట్‌బాక్స్‌నెం: 67148, అల్-భైయ్యాన్: 43762, కువైట్.

★ కె.మల్లిక్
చదువు: ఐసిడబ్ల్యుఎ, సిఎస్, వయసు: 24సం.లు, హాబీలు: సంగీతం, అడ్రసు: కె.మల్లిక్, 88-ఎ, ఎస్ఎచ్ బిల్డింగ్స్, లోడ్స్‌రోడ్, చెన్నై-14.

★

''వీరంతా నాకు సహాయం చేస్తారనుకుంటున్నావా పిచ్చిదానా! లొంగిపో. ఎనమండుగురమే కదా. ఓ గంట లేదా గంటన్నరలో తిరిగి ఇంటికెళ్లిపోవచ్చు'' అంటూ లంగా బొందు పట్టుకు లాగాడు. లంగా ఊడిపోయింది. లోపల అండర్‌వేర్ మాత్రం వుంది.

''సుందరం'' అంటూ గాలిలా దూసుకెళ్లి గుండెల మీద బలంగా గుద్దింది. వెనక్కి తూలిపోయాడు. అంతే మిగతా ఏడుగురు దుండగులు విరుచుకుపడ్డారు. ఫుట్‌బాల్ గ్రౌండ్‌లో బంతిని తన్నినట్టు తంతూ ఆడుకున్నారు.

సువర్ణ దిక్కులు పిక్కటిల్లేలా కేకవేసింది.

ఎవరూ ముందుకు రాలేదు.

నేను సువర్ణ భారతిని. స్వరాజ్యం కూతుర్ని. దేశం కోసం ప్రాణాలు సైతం లెక్కచేయని ఆ పుణ్యాత్ముడి కూతుర్ని. పరువుగా బతుకుతున్నదాన్ని. మీకు తల్లీ చెల్లీ లేరా? వుంటే వాళ్లకు నడిరోడ్డుమీద ఇంత దారుణమైన అవమానం జరుగుతూ వుంటే చూస్తూ వూరుకుంటారా? కాపాడండి. కాపాడండీ అంటూ కేకలేస్తోంది. జాకెట్ సగం చిరిగిపోయింది. నోటి నుండి రక్తం ధారాపాతంగా కారుతోంది. ముఖం చిట్లిపోయింది. ఓ కన్ను ఉబ్బిపోయింది. సువర్ణకు నోరు పిడచకట్టుకుపోయింది. కేకలు ప్రతిధ్వనిస్తున్నాయి.

ఏ ఒక్కరూ ముందుకు రాలేదు.

నడినెత్తిన సూర్యుడు మండుతున్నాడు.

రాక్షసత్వంగా పైన కూలబడ్డాడు సుందరం. కెవ్వున కేకవేసింది. ఎదురుగా బండమీద గాంధీగారి విగ్రహం వుంది. చేతిలో లావుపాటి కర్ర. తనను గుడ్లప్పగించి చూస్తోంది.

''బాపూ! చూశావా! నువ్వు కలలుగన్న స్వతంత్ర భారతం ఎంత వైభవంగా వుందో. పట్టపగలు సువర్ణభారతిని వివస్త్రని చేశారు. పైశాచికంగా రాక్షస రతికి ఉపక్రమిస్తుంటే గుడ్లప్పగించి చూస్తూ వుండిపోయావా! బాపూ'' అంటూ జెండా కర్ర అందుకుంది.

అంతే! సుందరం తల పగిలిపోయింది. రక్తపు మడుగులో పడిపోయాడు. మిగతా ఏడుగురు తిరగబడ్డారు. సువర్ణ శక్తినంతా కూడదీసుకుని లేచింది. గాంధీగారి చేతిలో బరిసె తీసుకుంది. అది చెక్కకర్రలా అనిపించే ఇనుపరాడ్. గాల్లోకి తిప్పింది. అపర కాళిలా మారిపోయింది. ఏడుగురికీ దేహశుద్ధి చేసింది. వెనుతిరిగి చూడకుండా పారిపోయారు. రఘు దొడ్డిదారి గుండా బయటపడి అక్కడికి వచ్చాడు. సువర్ణను చూసి భయపడ్డాడు.

''జరగాల్సిందే జరిగింది రఘూ! ఆడది అబలగా వున్నంతవరకూ ఇలాంటి పశువుల ఆటలు కట్టవు. అపర కాళిగా మారాలి. అలా మారగలిగితేనే మనుగడ. ఒక స్త్రీమూర్తిని ఎనమండుగురు గాంధీగారి సాక్షిగా చెరిచారు. అది నిన్నటి కథ. తిరగబడిన స్త్రీ మూర్తి చేతిలో ఎనమండుగురుకి చావుదెబ్బలు. అది రేపటి కథ కావాలి. సమయానికి ఈ మహాత్ముడు వివస్త్రనైన నామీద మూడు రంగుల జండా కప్పి పుణ్యం కట్టుకున్నాడు'' అంటూ అగ్నిసెగలు విడుస్తోంది.

''మీరూ'' అంటూ అరిచాడు రఘు

''నేను తొంభైకోట్ల భారతీయుల్లో ఒకడ్ని బాబు. గాంధీగారి భక్తుడ్ని. కాదు పిచ్చోడ్ని. ఇలా గాంధీ వేషంలో తిరుగుతుంటాను. ప్రాణరక్షణకోసం ఈ ఇనుపరాడ్ చేతి కర్రగా ఉపయోగించుకుంటాను. ఎవరైనా పైసలేస్తే ఏరుకుంటాను. లేకపోతే అపరగాంధీలా ఫీలయ్యి ఆత్మానందాన్ని పొందగలుగుతున్నాను. అదే నా వృత్తి. అదే నా ప్రవృత్తి. నేనెందుకు పుట్టానో నాకు తెలీదుగానీ నిస్వార్థమైన దేశభక్తుడి కూతుర్ని ఆపద సమయంలో ఆదుకోవడానికి పుట్టానని ఇప్పుడు సంబరపడుతున్నాను. ఇక నేనేమైపోయినా ఫర్వాలేదు'' అన్నాడు చెమర్చిన కళ్లను తుడుచుకుంటూ.

త్రివర్ణ పతాకాన్ని కప్పుకున్న సువర్ణ ''బాపూజీ'' అంటూ వెర్రి గొంతుతో అరిచింది.